విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 11, నవంబర్ 2022

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

సీపీఐ జిల్లాసమితి పోస్టర్ విడుదల

ఎమ్మెల్సీల విజయంతో ప్రభుత్వానికి గుణపాఠం కావాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అనంతపురం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనం లో పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి ల కు మొదట ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నీలం రాజశేఖర్ రెడ్డి భవనం లోశుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశంలో ఏఐటియుసి మాజీ జిల్లా కార్యదర్శి జాఫర్ . ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక నిరుద్యోగులను నట్టేట మోసం చేశారన్నారు .అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పైబడిన ఇంతవరకు ఒక నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టుభద్రులు ఉపాధ్యాయులు ఓటు నమోదు కార్యక్రమాన్ని రెండో విడత నవంబర్ 23 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు జరుగుతుంది దానిలో ప్రతి పట్టుభద్రులను ఓటు నమోదు చేపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార పార్టీకి సంబంధించి గ్రామ సచివాలయ వాలంటీర్లు గాని వార్డు మెంబర్లు గానీ వార్డు సెక్రటరీలు గానీ ఎవరైనా ప్రత్యక్షంగా పాల్గొంటే ఓటు వేయమని అడిగితే తక్షణమే జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయానికి కంప్లైంట్ చేయాలని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటించి దొంగ ఓట్లు నమోదు కాకుండా చూడాలని తెలిపారు. కత్తి నరసింహారెడ్డికి పోతుల నాగరాజు కి మొదట ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క ప్రజా సంఘాల నాయకులు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు శ్రీరాములు,ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు రమణయ్య , రాజేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయి స్వామి ,చిరంజీవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్, సంతోష్ కుమార్, నాయకులు రమణయ్య ,ఉమా మహేష్ ,వంశీ, మోహన్ .లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 21ను వెంటనే రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఆటో డ్రైవర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తోందని అపారాధ రుసుం పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 21 ని వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆటో డ్రైవర్లు, ఎఐటియుసి నాయకులు, కార్మికులు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ గాయత్రి దేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని ఆటోకార్మికులు రాత్రి పగలు కష్టపడి ఆటో నడిపి సంపాయించిన డబ్బును ఆర్టీఏ,పోలీస్ అధికారులు ఇష్టానుసారంగా ఫైన్ల రూపంలో దోచేస్తున్నారని మండి పడ్డారు.ఆటో కార్మికుల కష్టార్జితాన్ని వారి కుటుంబాలకు దక్కకుండా చేస్తున్నారని సంబంధిత అధికారులపై విరుచుజిల్లా వ్యాప్తంగా రోడ్లు గుంతలమయమై అధ్వాన్నంగా తయారయ్యాయని తద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు.వెంటనే రోడ్లు వేయించి ప్రమాదాలు నివారించాలన్నారు. ఆటోలకు గ్రీన్ టాక్స్ రద్దు చేసి స్పెషల్ డ్రైవ్ తక్షణమే ఆపాలన్నారు. ఆటో కార్మికులకు పీఎఫ్ , ఈఎస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ. జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ అకౌంటెన్సీ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ జయరామ రెడ్డి కామర్స్ విద్యార్థులకు ఉన్న ఉపాధి అవకాశాలను వివరించారు. కామర్స్ అధ్యాపకులు వెంకట్రాముడు, లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కామర్స్ లో ఉన్న టాలీయింగ్, డిజిటల్ అకౌంటెన్సీ లాంటి వివిధ కోర్స్ ల భవితవ్యం పై తెలియజేసారు. అధ్యాపకులు జి.ఎల్. ఎన్. ప్రసాద్, వెంకట శేషయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడుగా లింగమయ్య

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక

అధ్యక్షుడిగా లింగమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలయ్య,హరికృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపి చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్న లింగమయ్య సేవలను రాష్ట్ర నాయకత్వం గుర్తించిందన్నారు.ఆక్రమంలోనేజిల్లా కు చెందిన చేతి వృత్తి దారుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు.ఈ నేపథ్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి,చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జింకా చలపతి,కె. రామాంజనేయులు, సమితి సభ్యులకు జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

వసతి గృహాలకు నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ముస్లిం మైనారిటీ బాలుర రెషిడెన్షియల్

పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహాల సొంత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని తెలుగు దేశం పార్టీ అను బంధం ముస్లిం మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ బాష డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆపార్టీ సీనియర్ నాయకుడు బాబా ఫకృద్దిన్, మీడియా కోఆర్డినటర్ ఎస్ ఎమ్ బాష పలువురు నాయకులతో కలసి జిల్లా కలెక్టరేట్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ మహబూబ్ బాష కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహబూబ్ బాష, సిలార్ బాష, ఖాజా మొహిద్దిన్, అబ్దుల్ రఫీ, రహంతుల్లా, అబ్దుల్ సయ్యద్, గౌస్ సాహెబ్, బాష , మస్తాక్, బాష పాల్గొన్నారు.

మాజీ సర్పంచి హఠాన్మరణం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: మండల పరిధిలోని గోళ్ళ పంచాయతీ మాజీ సర్పంచి

కురుబ చిన్న ఎర్రిస్వామి (65) గుండెపోటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. మాజీ సర్పంచి మృతి పట్ల పంచాయతీ ప్రజలు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అందరితో మాట్లా డుతూ కళ్ళముందే కుప్ప కూలిపోవడంతో. కుటుంబ సభ్యులు విషాదంలో మునిగారు. ఆయన మృతి పట్ల టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, మారుతి చౌదరి, ఉదయ్ భాస్కర్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు స్థానిక సర్పంచ్ కవితబొజ్జన్న, గోళ్ళ వెంకటేసులు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధి లో నిర్వహించిన బీ.టెక్ మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ (ఆర్15) పరీక్ష ఫలితాలను, ఎంసీఏ మూడవ, నాల్గవ, మరియు ఐదవ సెమిస్టర్లు (ఆర్09) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను గురువారం విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి , కంట్రోలర్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూ వెబ్ సైట్ ద్వారా ను తెలుసుకోవచ్చును విద్యార్థులకు సూచించారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం పాల్తూరు గ్రామంలో కడ్లే గౌరమ్మ రథోత్సవం

సందర్భంగా పాటిల్ దండిన శివానంద గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్లో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శేఖర్, ఎస్సై జి. రామచంద్రయ్య పాల్గొన్నారు. సీఐ శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు ఇంకా అభివృద్ధి చెందాలని, గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్న దండిన శివానంద గౌడ్ అభినందించారు. గెలుపొందిన యువకులకు శివానంద గౌడ్, సీఐ బి. శేఖర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పెద్దలకు క్రీడల్లో పాల్గొన్న యువకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కళాకారుల సంఘాలకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-క్లాక్ టవర్అనంతపురం : అనంతపురం జిల్లా కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం

ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ని ఆ సంఘం అధ్యక్షులు అమ్మల దీన్నే కుల్లాయప్ప కమిటీ సభ్యులు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగస్థల, చెక్కభజన కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కానీ ఇంతవరకు పక్క గృహాలు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మలదిన్నె కులాయప్ప డిపిఆర్ఓ,జిల్లా కలెక్టర్ కి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామ చెక్కభజన కళాకారుల సంఘం మండల కార్యదర్శి రాజశేఖర్, మండల గౌరవ అధ్యక్షులు వడ్డే ఆంజనేయులు, గౌరవ సలహాదారులు మైల కుల్లాయప్ప కళాకారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు...విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో పాఠకులకు, విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా ఉపయోగపడుతున్నాయని ఎంపీడీఓ సాల్మన్ తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గురువారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ తరగతి గదిలో ఆ తరగతికి సంబంధించిన పాఠ్యపుస్తకాలను చదవడం వల్ల పుస్తకంలోని సారాంశం మాత్రమే తెలుస్తుందని, వివిధ దిన, వార, పక్ష, మాసపత్రికలను చదవడం ప్రపంచ జ్ఞానం అవలోకనం అవుతుందన్నారు. అదేవిధంగా వివిధ దేశాల చరిత్రలు, స్వాతంత్ర సమరయోధుల చరిత్రల పుస్తకాలు కూడా ఉంటాయన్నారు. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లి చదవడం వల్ల జ్ఞాన సముపార్జన ఒనగూరుతుందన్నారు. గ్రంథాలయ అధికారి వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15న గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు రంగనాథన్, పాతూరి నాగభూషణం, వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుట, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయాలపై చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలు,19న దిశా చట్టం, మహిళా సాధికారతపై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాలు, రిటైర్డ్ ఉద్యోగులు బుల్లె నాగన్న, ఆదినారాయణ, పాఠకులు పాల్గొన్నారు.

కొలువు దీరిన కడ్లే గౌరమ్మ దేవి

విశాలాంధ్ర విడపనకల్లు ప్రతి ఏటా కార్తీక మాసంలో పౌర్ణమి రోజు నుండి నాలుగు రోజులపాటు మహిళలు అత్యంత వైభవంగా గురువారం సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున కడ్లే గౌరి దేవికి చెక్కర హారతులతో పూజలు శుక్రవారం తెల్లవారుజామున రథోత్సవం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై మదుసూదన్ రెడ్డి దర్శనం చేసుకున్నారు. కడ్లే గౌరమ్మ దేవి దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే
విడపనకల్లు మండల కేంద్రం అంగరంగ వైభవంగా జరుగుతున్నా కడ్లే గౌరమ్మ దేవి ని ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్. సర్పంచ్ బోయ చంద్రశేఖర్. మండల కన్వీనర్ గిడ్డమారయ్య. సర్పంచులు. రాజస్వామి. తిమ్మరాజు తిప్పరెడ్డి. హనుమంతు సినిమా రామాంజనేయులు పరుశురాం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

గజగౌరీ దేవికి చెక్కర హారతులు...

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఆడపడుచుల ఆరాధ్యదైవంగా కొలిచే గజగౌరీదేవికి శుక్రవారం ఆడపడుచులు చెక్కర హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఉద్దేహాళ్, ఉంతకల్లు, క్రిష్ణాపురం, నేమకల్లు, గోనేహాళ్ తదితర గ్రామాల్లోని శివాలయాల వద్ద గౌరీదేవికి సాయంకాలం 6గంటల నుండి ఆడపచులు దీపాలు, చెక్కర హారతులు సమర్పించారు. మమ్మల్ని చల్లగా దీవించమ్మ తల్లి అంటూ మహిళలు వేడుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఆయా గ్రామాల్లోనిమ్మజన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రాంగణ నియమకాల్లో విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- జేఎన్టీయూ ఏ: పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇండి విలేజ్ టెక్ సొల్యూషన్ డేటా ప్రాసెసింగ్ అనలిస్ట్ ఉద్యోగానికి నిర్వహించిన ప్రాంగణ నియామకల్లో 23 మంది విద్యార్థులు ఎంపికైనట్లు,వార్షిక వేతనం రెండు లక్షలు ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.

ఏపీఓపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర విడపనకల్లు మండలం ఉపాధి హామీ ఎపిఓ గోవింద్ నాయక్ విధుల పట్ల తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తూ జి జి ఐ ఖాతాలో

డబ్బులను విత్డ్రా చేసి నిధులు దుర్వినియోగం చేయడం క్షేత్ర సహాయకుల శాలరీ చేయడంలో నిర్లక్ష్య వహించడం విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ఓ ఫిల్డ్ అసిస్టెంట్ వద్ద పదివేల రూపాయలు డబ్బులు డిమాండ్ చేసినట్లు అతనిపై అవినీతి ఆరోపణలు రావటంతో అతనిపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఏపీవో మా మండలానికి అవసరం లేదని విడపనకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు స్థానిక కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జనార్ధన పల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వడ్డే జానకి రాముడు గత 8 నెలలుగా విధులు నిర్వహిస్తూ ఈనాటి వరకు కూడా అతనిని పేరును ఆన్లైన్లో రిజిస్టర్ కాలేకపోవడంతో అతని ఇబ్బంది పడటంతో అతనిని 10,000 డబ్బులు డిమాండ్ చేశారని రాతపూర్వకంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది ఈటన్నిటిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు జిల్లా డ్రామా పిడి గారికి ఏపీఓ గారిని సరెండర్ ఏపీవో మాకు అవసరం లేదని ఆయన తెలిపారు

అధికారులే దొంగలుగా మారారు...

రైతుకు న్యాయం జరగకుంటే ఉద్యమిస్తాం

బీసీ, యాదవ సంఘాల నాయకులు.

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండలంలోని కావేటి నాగేపల్లి గ్రామానికి చెందిన రైతు రామయ్యకు మూడున్నర ఎకరా పైచిలుకు భూమి నాసన్ కంపెనీ పక్కన ఉన్నది అయితే 2013 భూ సేకరణ కింద నాసన్ కంపెనీకి 500 ఎకరాల భూమిని ప్రభుత్వం ఏర్పాటు చేయడం అందులో ఎకరాకు ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం అందించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అయితే అందులో పక్కా రిజిస్టర్ తమ పిత్రార్జితం నుండి హక్కు అనుభవంగా వచ్చిన రైతు రామయ్యకు చెందిన భూమి నాసన్ కంపెనీ వారు స్వాధీనం చేసుకోవడానికి కోరగా రైతుగా నాకు భూమి కావాలి నేను కంపెనీకి భూమి ఇవ్వలేనని తిరస్కరిస్తూ కోర్టును ఆశ్రయించడం జరిగింది. 7 .8 సంవత్సరాల నుండి భూమి స్వాధీనం చేసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేయడం భాగమైతే మంగళవారం రాత్రి, బుధవారం రాత్రి వారి పొలానికి ఇంటికి కంచు వేసి ఇంటిలో ఉన్న సామాన్ల సైతం లేకుండా చేశారంటూ వాపోయారు. రాత్రులకు రాత్రులే ఇలాంటి దురాక్రమనకు దౌర్జన్యాలకు అధికారులు దిగి ఇలా చేయడం. అధికారులే దొంగలుగా మారారని ,ఉమ్మడి జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు గురువారం రైతు రామయ్య భూమి వద్ద అక్కడ జరిగిన పరిస్థితులను గమనించి రోడ్డున పడ్డ రైతు రామయ్య కుటుంబాన్ని పరామర్శిస్తూ పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతే వెన్నెముక రైతుకు అన్ని రకాలుగా అండదండగా ఉంటాం అన్న ప్రభుత్వాలు చిన్న కారు రైతుపై హక్కుసంతో ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏది ఏమైతేనే రైతుకు అండగా నిలవాల్సిన అధికారులు పోలీస్ శాఖ వారు మిత్రీ బలగాలతో గత మూడు రోజులుగా ఆ కుటుంబాన్ని హింసకు గురి చేస్తూ భయభ్రాంతులను సృష్టించడం హేమమైన చర్యని ఖండించారు. అదేవిధంగా జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు . యాదవ సంఘం ఉమ్మడి జిల్లా యువజన అధ్యక్షులు .జిట్టా రామ్మోహన్ .హిందూపురం పార్లమెంట్ యాదవ సంఘం నాయకులు, వరప్రసాద్, జిల్లా నాయకులు బాలాజీ, మహేష్లు మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్యంలో ఉన్నావా నియంత పాలనలో ఉన్నావా అన్నట్లుగా రామయ్యకు జరిగిన విషయంపై అనుమానం వ్యక్తం అవుతుందని అన్నారు. కోర్టులో కేసులు నడుస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు నాశన, ప్రతినిధులు పోలీస్ శాఖ అధికారులు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడడం వారికి తగదని రైతు రామయ్యకు న్యాయం జరగకుంటే దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు నడుంబిగిస్తామని, గత వారం రోజుల నుండి రైతుకు ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రజా పాలకులు ఎక్కడున్నారు అంటూ ప్రశ్నించారు. త్వరలోనే బీసీ సంఘాలంతా ఏకమై ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకొని ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమాలకు కార్యాచరణ రూపుదిద్దుకుంటామని ఈ సందర్భంగా వివరించారు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించగా పోలీసులు బలగాలతో ధర్నా విరమింప చేసి మీకు న్యాయం జరుగుతుందని మీరు సంబంధిత రెవెన్యూ అధికారులను కలవాలని కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు ఈ సమావేశంలో జిల్లా యాదవ సంఘం నాయకులు సోమందేపల్లి యాదవ సంఘం నాయకులు శివశంకర్ యాదవ్, గంగాధర్ యాదవ్, మహేష్ యాదవ్, నాగరాజు యాదవ్, ఏ నరసింహమూర్తి యాదవ్, రమేష్ యాదవ్, మురళి యాదవ్, శివ యాదవ్, ఆదినారాయణ, తిప్పన్న యాదవ్ తదితర హిందూపురం, గోరంట్ల వారు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-తాడిపత్రి: మొక్కలతోనే పర్యా వరణ పరిరక్షణ అని ఎంఈఓ నాగరాజు అన్నారు. గురువారము స్థానిక ట్రైలర్స్ కాలనీలోని ఆర్పిజి పురపాలక ప్రైమరీ పాఠశాలలో నేస్తం ఫౌండేషన్ మహేంద్ర ఫైనాన్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ నాగరాజు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మొక్కలను నాటడం ఒక్కటేనన్నారు. పర్యావర ణాన్ని హాని చేసేటువంటి వాయువుల ఉద్గారాన్ని ప్రజలందరూ తగ్గించాలన్నారు. తద్వారా ఓజోన్ పొరను సంరక్షించిన వారమవుతామన్నారు. నేస్తం ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ మీన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటడం తోపాటు వాటి సంరక్షణా బాధ్యతను తీసుకోవాలని, అప్పుడే వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు వరలక్ష్మి,అధిశేఖర్ రెడ్డి,వెంకటేశులు, అరుణ, సాయిలక్ష్మి, పద్మావతి, మహేంద్ర ఫైనాన్స్ ఉద్యోగులు ఇంద్రకరణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రామకృష్ణ, వెంకటేష్, ప్రశాంత్, తిప్పయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్'తో తాగునీటికి శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-ఉరవకొండ: జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు. రూ.10.90 కోట్లతో చేపట్టిన పనులకు గురువారం స్థానిక కనేకల్ క్రాస్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ పథకంలో భాగంగా దాదాపు రూ. 11 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ఇంటికి ఉచితంగా తాగునీటి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నాడు పాదయాత్ర సమయంలో మహిళలు తాగునీటి కోసం పడుతున్న కష్టాలను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించారని, అందుకే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఓబులేసు, సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు, జెడ్పీటీసి ఏసీ పార్వతమ్మ, ఎర్ర స్వామి, బసవరాజు,వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైస్సార్సీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర -ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన సాజిదా అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైన రూ.15 వేల చెక్కును ఆమె భర్తకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి గురువారం ఉరవకొండలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రమ్మ, జెడ్పీటిసి పార్వతమ్మ, సర్పంచ్ లలిత,ఉప సర్పంచ్ వన్నప్ప, మాజీ జెడ్పీటిసి సభ్యులు తిప్పయ్య, ఉరవకొండ పట్టణ కమిటీ అధ్యక్షులు బ్యాంకు ఓబులేసు, వార్డు సభ్యురాలు ఓబులమ్మ, ఎంపిటిసి ఈడీగా ప్రసాద్, మండల కో అప్షన్ సభ్యుడు పామిడి సలీమ్ పాల్గొన్నారు.

నాడు- నేడు పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన రూ.1.58 కోట్లతో చేపట్టనున్న పనులకు గురువారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి భూమి పూజ చేసిన పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ స్కూల్స్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపిహెచ్ఎంఒఏ రాష్ట్ర ఉపాదక్షుడిగా నల్లపాటి తిరుపతి నాయుడు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: రాజమండ్రి పట్టణం అల్లు

రామలింగయ్య ప్రభాత్వ హెూమియోపతి మెడికల్ కళాశాల ఆడిటోరియం నందు ప్రభుత్వ హెూమియం వైద్యాధికారుల సమావేశం జరిగినది. ఈ సమావేశముకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వ హెూమియో వైద్యాధికారులు ఎ విచ్చేసి, ఆంధ్రప్రదేశ్ హెూమియో వైద్యాధికారుల సంఘం (ఏ పి హెచ్ ఎం ఒ) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ రాష్ట్ర సంఘం నుంచి అనంత జిల్లాకు చెందిన ఇంచార్జి ప్రభుత్వం సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడుని రాష్ట్ర ఉపాదక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

కసాయి తండ్రికి మూడేళ్ల జైలు శిక్ష

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం మండల పరిధిలోని బోయలపల్లి గ్రామంలో 2020లో జరిగిన ఇద్దరు చిన్నారుల దారుణ హత్య సంఘటనలో నిందితుడైన కసాయి తండ్రికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం జిల్లా జడ్జి జి. శ్రీనివాస్ తీర్పు వెలువరించారు . గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కోర్టు లో తుది తీర్పు వెల్లడిస్తూ నిందితుడు చిన్నారుల కన్న తండ్రి చాకలి రమేష్ కు శిక్ష విధించారు. కేసు పూర్వాపరాలను కళ్యాణదుర్గం ఎస్ఐ సుధాకర్ మీడియాకు తెలిపారు. బోయలపల్లి గ్రామానికి చెందిన చాకలి రవికుమార్ కు రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లి కి చెందిన రాధమ్మ తో వివాహం జరిగింది. రవికుమార్ పుట్టుకతో మూగ కావడంతో తనకు పుట్టిన ఇద్దరు పిల్లలూ నా పోలికలు లేవని భార్యపై అనుమానంతో వేధించేవాడన్నారు. 2020 సెప్టెంబర్ 14న తన ఇద్దరు పిల్లలని తీసుకెళ్లి బోయలపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో గొంతు కోసి చంపేసి పూడ్చి పెట్టాడు. భార్య రాధమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు . దీంతో నిందితుడు రవికుమార్ తాను చేసిన నేరాన్ని ఒప్పుకోవడంతో వాదనలు జరిగాయి. తుది తీర్పు గురువారం వెల్లడిస్తూ ఇలాంటి వారికి జైలు శిక్ష శరన్యమని జడ్జి తన తీర్పులో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 11, నవంబర్ 2022

మోడీ పర్యటనను వ్యతిరేకిస్తాం

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11,12 తేదీలలో విశాఖపట్నం కి రావటాన్ని వ్యతిరేకిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ . బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని మోసం చేశారన్నారు. ఉత్తరాంధ్ర,రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వలేదన్నారు. విశాఖ రైల్వే జోన్ హామీగానే మిగిలిపోయింది అన్నారు. ,విభజన హామీలు నెరవేర్చకుండా, కేంద్రం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయానికి నిరసన గా ఈ నెల 11,12 తేదీలలో సీపీఐ, సిపిఎం రాష్ట్ర పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. 11, 12 తేదీలలో శ్రీసత్యసాయి జిల్లాలో అన్ని ప్రాంతాలలో నల్లజెండాలు, నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎక్సైజ్ చెక్‌పోస్టుల వద్ద నిరంతరం నిఘా ఉంచాలి

జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఎక్సైజ్ చెక్పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని తన ఛాంబర్‌లో జిల్లాలోని ఎస్ఈబి అధికారులతో సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అంతరాష్ట్ర సరిహద్దులలో, జిల్లాల వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ చెక్పోస్టులను నిరంతర పర్యవేక్షిస్తూ ఉండాలని, నాటు సారా జోలికెళ్లకుండా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాల లిక్కర్ , ఏపి లిక్కర్, నాటు సారా, ఇసుక, గేమింగ్ కేసులపై స్టేషన్ వారీగా సమీక్ష చేశారు. జిల్లాలో నాటు సారా ప్రభావం బాగా తగ్గు ముఖం పట్టిందనన్నారు . అయినప్పటికీ నిఘా కొనసాగిం చాలన్నారు. యన్ డి పి యల్ డి పి యల్ కేసుల్లో అరెస్టు కాని నిందితులపై చట్టపరమైన చేపట్టాలన్నారు. గుట్కా కేసుల సంబంధించి కోర్టులో స్టే ఉండటం వల్ల జిల్లా పరిధిలో ఎక్కడ గుట్కా కేసులు నమోదు చేయరాదన్నారు. ఇతర రాష్ట్రాల నుండీ లిక్కర్ అక్రమంగా ప్రవేశించకుండా సరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా పెంచాలన్నారు. పాత నేరస్తులు మళ్లీ నేరాలకు ఒడిగడితే కేసులతో పాటు బౌండోవర్లు చేయించాలన్నారు. తరుచూ నేరాలకు పాల్పడే వారిపై ఇదివరకే రౌడీషీట్లు ఓపెన్ చేశామని, అలాంటి వారికి కౌన్సెలింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్ఈబి అధికారి కేవీ రామకృష్ణ ప్రసాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, సెబ్ సి.ఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో మరమ్మత్తు కు గురైన విద్యుత్ దీపాలను గురువారం గ్రామ సర్పంచ్ సరస్వతి వెంకట

స్వామి ఆధ్వర్యంలో మరమ్మత్తు చేపట్టి విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. గత కొన్నిరోజులుగా వీధి దీపాలు మరమత్తుకు నోచుకోకపోగా ప్రజలుఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొన్న సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి, గ్రామకార్యదర్శి వేణుగోపాల్ చేయించారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-గోరంట్ల: మండల పరిధిలోని గుంతపల్లి వద్ద గల నిషా డిజైన్స్‌లో కార్మికులకు అన్ని సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ నాయకులు గురువారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే గార్మెంట్స్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, రవాణా సౌకర్యాలు ,కల్పించాలని మండల ఏఐయుటిసి నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసరా ధరలు గగనానికి అంటుతుంటే మాకిచ్చే శాలరీలు కు పిల్లలను పోషించలేక జీవనం చేయలేకపోతున్నామని, మా పొట్టన కొట్టకండి అంటూ మాకు జీతాలు పెంచాలంటూ రవాణా సౌకర్యాలు కల్పించాలంటూ నిషా గార్మెంట్స్ కార్మికులు సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ కార్య క్రమంలో సుధాకర్, రామకృష్ణ, మనోహర, వెంకటేష్, శంకర్, మహేష్, బాబు, మైలారప్ప తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులను నిర్బందించడం దారుణం

విశాలాంధ్ర- అగళి : ఎలాంటి సమాచారం అందించకుండా మండలతెలుగుదేశం పార్టీ నాయకులను అక్రమంగా నిర్బందించడం సరికాదని జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. నియోజకవర్గంలో అధికారపార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే దళిత నాయకులు ఉరిగొల్పి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటిని ముట్టడించడానికి ప్రయత్నించండం పట్ల వారు ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రశాంతతకు మారుపేరు గా వున్నా మడకశిర నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించి లబ్ధిపొందాలని చూస్తున్నారన్నారు. టీడీపీ కార్యకర్తలు ఓపికను పరీక్షించ వద్దన్నారు. సంఘాల పేరుతో దౌర్జన్యాలు చేయడం మానుకోవాలన్నారు. అదేవిధంగా చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే సంస్కృతిని తీసుకువచ్చిన ఘనత ఎవరిదో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఈకార్యక్రమంలో తిప్పేస్వామి పాల్గొన్నారు.

న్యాయవాది పై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పెనుకొండ నుండి గోరంట్లకు వెళ్లే దారిలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు, న్యాయవాది అయిన రమాపావినిపై జరిగిన దాడి హేయమైన చర్య అని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి రూరల్ ఉపాధ్యక్షుడు అరవింద రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్లూరు చంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి రాప్తాటి రాము, సూర్యనారాయణ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బిజెపి పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు అధికమయ్యాయని, సాక్షాత్తు ఒక న్యాయవాదిపైనే దాడి జరగడం దారుణమని బాధాకరమని తెలిపారు. ఇందుకు బాధ్యులైన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మైనారిటీ అధ్యక్షులు బాబా, చింతా జగదీష్, కార్తీక్ ,నిరంజన్, చట్ట నారాయణస్వామి, గంధమనేని నారాయణస్వామి, పల్లా గోపాల్, బొడిగెల గిరి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతంగా నిర్వహించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు కల్పించాలని డి.ఎల్.డి.ఓ శివరెడ్డి ఎంపీడీవో సిద్ధారెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఫీడల్ సీరియల్ ఛానల్లో పనులు, సప్లై ఛానల్ పనులను గుర్తించి వాటిని నిర్వహించాలన్నారు. ఈ పనులు చేయడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జగనన్న కాలనీలో నిర్మించుకుంటున్న ఇళ్లకు ఉపాధి హామీ బిల్లులు తక్షణమే చెల్లించాలన్నారు. అనంతరం నాగిరెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హాజర పట్టికను పరిశీలించారు. సిబ్బంది యూనిఫామ్ దుస్తులు ధరించి సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. సచివాలయానికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎన్జీ సెగ్మెంటులోకి ప్రవేశించిన టీకేఎం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : అందరికీ మొబిలిటీ ' అనే తమ తత్వాన్ని పునరుద్ఘాటిస్తూ తన కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా , టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) సీఎన్జీ సెగ్మెంట్లోకి ప్రవేశించినట్టు టీకేఎం సేల్స్ , స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. తద్వారా టయోటా గ్లాంజాస్ , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తుందన్నారు. కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ , చౌకైన ఆప్షన్లను అందిస్తుందని, టయోటా ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలపై స్పష్టమైన దృష్టి సారిస్తుందన్నారు. తాము అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్లు టయోటా గ్లాంజా , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం సీఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నామని చెప్పారు.

సచివాలయలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇరిగేపల్లి, పి.బ్యాడిగెర గ్రామ సచివాలయాలను సబ్ కలెక్టర్ కె. కార్తీక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత గా మడకశిరకు వెళ్లే జాతీయ రహదారికి పక్కన సర్వే నంబర్ 347 లోవిస్తీర్ణం2.51 సెంట్ల స్థలంలో వేసిన లేఅవుట్లను పరిశీలించారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూమిగా మార్చి ఇళ్లస్థలాల లేఅవుట్లుగా మార్చడానికి సదరు రైతులు దరఖాస్తు చేసుకోన్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం చేరుకుని మండలంలోని సమస్యలపై రెవెన్యూ సిబ్బంది విలేకరులను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు రోడ్లు కల్వర్టులు అనేక గ్రామాల్లో తెగిపోయాయని ఆయన దృష్టికి తీసుకెళ్లాగా ఇదివరకే వాటి సంబంధించిన అంచనాలను రూపొందించి కలెక్టర్ కు నివేదించమన్నారు మండలంలో ఆధార్ కేంద్రం లేక ఆధార్ అప్డేట్ కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని మండల వ్యాప్తంగా అన్ని శాఖల్లో దాదాపు 100కు పైగా పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు ,కోడిపల్లి గ్రామంలో మూడు లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎంపీడీవో శ్రీనివాస్ రావు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక రిజిస్టర్ను ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ జిలానీకి సూచించారు. అనంతరం ఇరిగే పల్లి పి. బ్యాడిగేరా గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేస్తూ సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తూ శాఖలవారీగా సిబ్బంది పనితీరును పరిశీలించారు. తహసీల్దార్ జిలానీ ,ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుర్రన్న , వీఆర్వోలు వరలక్ష్మి, నరసింహమూర్తి, నాగరాజు, నరసింహమూర్తి మంజుల లావణ్య , కుమారి సర్వేయర్లు శ్రీనివాసులు, రంగరాజు, కార్తీక్, మంజునాథ్ జీవన్ తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతులయ్య

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో గల ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ హాస్టల్ నందు విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కలిగించాలని, విద్యార్థుల తీరు పట్ల హాస్టల్ వార్డెన్ మహమ్మద్ భాషా షరీఫ్ ఏమాత్రం పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,

వెంటనే హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతులయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సూర్యతేజ, నాయకులు జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో లేకపోవడంతో తహసిల్దార్ అంపయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాస్టల్లో తాగటానికి నీరు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. సుదీర్ఘ ప్రాంతాల నుండి విద్యార్థులు హాస్టల్ ని నమ్ముకుని వస్తున్నారని, అక్కడ మౌలిక సదుపాయాలు లేకపోవడం దారుణమన్నారు. హాస్టల్లో వంట మాస్టర్ , వాచ్మెన్ , స్వీపర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్ మద్యం సేవిస్తూ విద్యార్థులను దుర్భాసలాడటం సరైన పద్ధతి కాదని తెలిపారు. కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వార్డెన్ ని సస్పెండ్ చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు జయశంకర్, తరుణ్, ఆకాష్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నల్లమాడ: ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం కాస్త పూస్త మొత్తాన్ని సర్పంచ్ లు ఖాతా లో వేస్తే వాటి మొత్తాన్ని గ్రామ పంచాయతీ లో చీపురులకు, విద్యుత్ బకాయిలకే డబ్బులు చెల్లించాలిని, ప్రభుత్వం ఆదేశాలు మంజూరు చేస్తే వాటికి వ్యతిరేకంగా వైసీపీ, టిడిపి సర్పంచలు ఏకమై ఆగ్రహించి సర్వసభ్య సమావేశం నుంచి ఏకగ్రీవంగా ఒక్క సారిగా బాయికట్ చేసిన సంఘటన నల్లమాడలో చోటుచేసుకుంది. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపి సునితాబాయి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత మాట్లాడుతున్న గానే సర్పంచ్ లు బాయికట్ చేశారు. ఈ

సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ ఎన్నికల లో లక్షరూపాయలు ఖర్చు పెట్టిన గెలిచామని, దాదాపుగా రెండు సంవత్సరాలు అవుతోందని, సర్పంచ్ ఖాతా లో రెండు రూపాయలు పడలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. దీంతో అభివృద్ధి లో విఫలమైందన్నారు. అనంతరం హౌసింగ్ ఏఈ, పీఆర్ జేఈ వివిధ శాఖల అధికారులతో తూతూమంత్రంగా సమావేశం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సూర్య నారాయణ, ఎంపీటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం పద్ధతి కాదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అధికార పార్టీ నాయకులు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని టిడిపి తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి సాహెబ్బి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తుకూరు బిబీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళల పట్ల అధికార పార్టీ నాయకులు అసభ్యంగా ప్రవర్తించడం, దాడులు చేయడం, అత్యాచారయత్నాలు చేస్తున్న మహిళా కమిషన్ స్పందించకపోవడం పట్ల వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మహిళలకు న్యాయం చేసి అండగా ఉండడం మహిళా కమిషన్ దేనని వారు గుర్తు చేశారు. మహిళా లోక్ అదాలత్ ద్వారా బాల్యవివాహాల నిరోధానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇటీవల 8 సంవత్సరాల ముసలి బాలికపై వృద్ధుడు అఘాయిత్యం చేస్తే కమిషన్

ఎందుకు బాధితులను పరామర్శించలేకపోయారని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా పోలీసులు వైసీపీ కార్యకర్తలని కేసులు కూడా నమోదు చేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు నాయకురాలు సునంద, చంద్రకళ, స్వర్ణకుమారి, వెంకటలక్ష్మి, సుగుణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు గురువారం శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి సవితమ్మ ను మర్యాదపూర్వకంగా వారి గృహమునందు కలసి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని, సిబిఐ సోదాలు జరిగినానంతరం పరిణామాల గురించి చర్చించారు. వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము బి సి ల మీద ఎస్సీ ఎస్టీల మీద కక్ష కట్టి వేరే పార్టీలలో ఎదగకుండా పోలీస్ కేసులు మరియు సిబిఐ ఎసిబి కేసులు ఎక్కువ బనాయిస్తున్నారని, అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కి తమ ఆలోచనలో ఉన్నటువంటి అంశాలను ప్రజలపై ఇతర పార్టీల నాయకుల పై రుద్దుతున్నారని, పోలీసు వ్యవస్థను అక్రమంగా వినియోగిస్తూ వ్యవస్థలను నాశనం చేస్తున్నారని, ఈ ప్రభుత్వము ఇలా చేస్తూ పోతూ ఉంటే చాలా రోజులు మన గడ సాగించ లేదని త్వరలోనే నూకల చెల్లె కాలము దగ్గరలో ఉన్నదని ధరల పెంపుదల అభివృద్ధి లేకపోవడం ఇతర పార్టీ నాయకులపై ఉక్కు పాదం మోపడం ప్రైవేటీకరణ దిశగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలకడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పెద్ద తప్పిదమని ఆయన తెలిపారు. ఇటువంటి కేసులకు భయపడకుండా ధైర్యంగా ఉండాలని సవితమ్మ కు భరోసా

కల్పించారు. రాబోయే కాలంలో అంత మంచి జరుగుతుందని పేద ప్రజలకు మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు మిమ్మల్ని రక్షిస్తాయని ఆయన తెలిపారు. అలాగే సవితమను పెనుకొండ లోని ముస్లిం యువత పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే చెరుకూరు గ్రామపంచాయతీ నుంచి అనేక మంది కార్యకర్తలు వచ్చి తమ యొక్క సంఘీభావాన్ని తెలిపారు. మాకే చెరువు పంచాయతీ నుంచి తెలుగుదేశం కార్యకర్తలు వచ్చి సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బయ్యన్న, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప, స్థానిక సిపిఐ నాయకులు జాఫర్, వలి, వెంకటరాముడు పాల్గొన్నారు.

జీవో 21ను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గురువారం జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు బయన్న ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్తీక్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతిపత్రంలో ఆటో డ్రైవర్స్ కు విధించిన జీవో నెంబర్ 21ను వెంటనే ఉపసంహరించుకోవాలని గతంలో ఉన్న లైసెన్స్ టాక్స్ వెయ్యి రూపాయల నుంచి 5000 రూపాయలు చేశారు. అలాగే ఇన్సూరెన్స్ పొల్యూషన్ టాక్స్ 2000 రూపాయల నుంచి పదివేల రూపాయలు పెంచడం జరిగింది. మరియు ఇతర టాక్స్ ల వలన ఆటో డ్రైవర్లు నలిగిపోతున్నారని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, కావున వెంటనే జీవో నెంబర్ ఉపసంహరించుకొని ఆటో కార్మికులకు ఉపశమనం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకోనే విధంగా తెలియజేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఆటో యూనియన్ నాయకులు అంజి, రామకృష్ణ, శ్రీరాములు, శ్రీనివాసులు, ఏ ఐ వై ఎఫ్ నాయకులు కొల్లాయప్ప, జాఫర్, వెంకటరాముడు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని కదిరి, పూలకుంట పంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 100వ రోజు ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. వైయస్సార్ పార్టీ మండల నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని, ఎమ్మెల్యే కి గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, సింగల్ విండ డైరెక్టర్ జయ చంద్రారెడ్డి, సర్పంచులు యూసుఫ్, సమీవుల్లా, హైటెక్, పంచరత్నమ్మ, కృష్ణారెడ్డి రమణారెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, నాయకులు నాసు నరసింహులు, నాగభూషణ, అక్బర్, గోవింద్ రెడ్డి, రామాంజి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి అభినందనీయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి అభినందనీయమని, ప్రజలు కూడా ఆయన వెంటే ఉన్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మారుతీ నగర్ ట్యాంకు పార్కు నందు గురువారం నాడు 11 కోట్ల 80 లక్షలతో అమృత్ నిధులతో నిర్మించబోతున్న పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2.19 కిలోమీటర్ల డి ఐ లైను, 19.10 కిలోమీటర్ హెచ్డిపిఈ లైను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వెయ్యి మందికి ఇంటింటికి నీటి కొళాయి పంపిణీ కూడా ఉంటుందని వారు తెలిపారు. తన నియోజకవర్గంలోని నాలుగు మండలాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు తనవంతుగా తాను కృషి చేస్తున్నానని, కొంతమంది బురద చల్లడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా విచ్చేయడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజూరి నాగరాజు, భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అవార్డు కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, 40 వార్డుల కౌన్సిలర్లుతోపాటు వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జులు, నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్‌లకు ప్రత్యేక బస్సుల్లో రాయితీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రస్తుతం ఆర్టీసీ బస్సులు ప్రత్యేక బస్సులను నడుపుతోందని, ఇందులో భాగంగా అరుణాచలం, త్రిలింగ దర్శనం, శ్రీశైలం బస్సులలో 60 సంవత్సరములు దాటిన సీనియర్ సిటిజనులకు బస్ చార్జీలో 25 శాతము రాయితీ కల్పించడం జరిగిందని ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ గురువారం పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అరుణాచలం కు సీనియర్ సిటిజనులకు రూ.1,030, త్రిలింగ దర్శనమునకు రూ.460, శ్రీశైలం బస్సు కు రూ.460 మాత్రమే బస్సు చార్జీలు ఉంటాయన్నారు. ప్రతి ఆదివారం శ్రీశైలం కు, అరుణాచలం కు అదే విధంగా త్రిలింగ దర్శనమునకు ప్రతి సోమవారము ప్రత్యేక బస్సులు బయలుదేరితాయని తెలిపారు. ఒకే ఊరిలో భజనలు మండల్లు, కనీసం 40 మంది ఉన్నచో వారి ఊరికే బస్సును పంపడం జరుగుతుందన్నారు. కావున కార్తీకమాసములో ఈ అదనపు సౌకర్యములను సీనియర్ సిటిజెన్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎక్స్‌గ్రేషియా పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: మండల పరిధిలోని దర్శనమల పంచాయతీ ఉపాధి హామీ పనులలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తలారి నరేంద్ర ఏప్రిల్ 29వ తేదీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా అప్పట్లో అంత్యక్రియల కింద 15 వేల

రూపాయలను ఎంపీడీవో అందజేశారు. తదుపరి ప్రభుత్వానికి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రతిపాదనలు పంపగా, ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా క్రింద 5 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాలో వేసినట్లు ఉత్తర్వులు అందాయి. దీంతో గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా ఆ ఉత్తర్వుల ప్రతిని మృతురాలు భార్య తలారి ఇందుకు అందజేశారు. మీ కుటుంబానికి ముమ్మందు కూడా ప్రభుత్వం అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మమతా దేవి, ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి, ఏపీ డి శివశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్య సాయి బాబా దివ్య ఆశీస్సులతో ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు చల్లా సాయి కృష్ణ (బిల్డర్) తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సామూహిక వివాహాలు ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 11 నుంచి సత్య సాయి విమానాశ్రయం ఎదురుగా ఉన్న పత్తి సాయి ధర్మశాల కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఉచిత సామూహిక వివాహాలు డిసెంబర్ 18వ తేదీన కొత్తచెరువు మండలం చెన్నకేశవపురంలో లక్ష్మీ చెన్నకేశవ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెమీ ఫైనల్స్‌కు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పదవ తరగతి విద్యార్థి చందు జిల్లా స్థాయిలో జరిగిన బ్యాడ్మింటన్ లో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చక్రీధర్ తెలిపారు. అనంతపురం లో గురువారం జరిగిన జిల్లా స్థాయి బాడ్మింటన్ పోటీలలో విజయం సాధించి, సెమీ ఫైనల్స్ కు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ వై .చక్రధార్ తోపాటు పి ఈ టి నారాయణ స్వామి, ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు.

సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టురు గ్రామమునందు గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో

నిర్వహించారు. డ్రైనేజీలు సిమెంట్ రోడ్లు ఇంటి పట్టాలు గృహ నిర్మాణాలు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయనతో పాటుగా స్థానిక సర్పంచ్ రత్నమ్మ, జడ్పిటిసి శ్రీరాములు, ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, మునిమడుగు శ్రీనివాసులు, ఎంపీడీవో శివశంకరప్ప, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, సర్పంచులు ఎంపీటీసీలు నరసింహప్ప ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.